


తెలంగాణ
# శాసనసభ
తెలుగు దినపత్రిక

## జిల్లా అనుబంధం

|| బుధవారం 25 సెప్టెంబర్ - 2024 || పేజీలు : 4

# అక్రమ నిర్మాణాలకు లోన్లు ఇవ్వద్దు : హైడ్రా చీఫ్ రంగనాథ్.




**హైదరాబాద్ ప్రతినిధి శాసనసభ :** కబ్జాదారుల గుండెల్లో దడ పుట్టిస్తున్న హైడ్రా అక్రమ నిర్మాణాల నివారణకు మరో అడుగు ముందుకేస్తూ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. ఇకపై అక్రమ నిర్మాణాలకు బ్యాంకులు లోన్లు ఇవ్వకుండా హైడ్రా కట్టడి చేయనుంది. ఈ మేరకు రెండు రోజుల్లో బ్యాంకర్లతో హైడ్రా చీఫ్ రంగనాథ్ సమావేశంకానున్నారు. దీనిపై ప్రభుత్వ రంగ ప్రైవేటు బ్యాంకులకు హైడ్రా లేఖ రాసింది. ఇటీవల కూల్చిన భవనాలు, విల్లాలకు లోన్లు ఇచ్చిన బ్యాంకు సంస్థల జాబితాను ఇప్పటికే హైడ్రా సిద్ధం చేసింది. చెరువుల్లో నిర్మాణాలకు అడ్డగోలుగా రుణాలు ఇవ్వడంపై హైడ్రా చీఫ్ రంగనాథ్ ఫైర్ అయ్యారు.

## మూడోసారి మూతపడిన ఏడుపాయల ఆలయం..



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఏడు-పాయల వనదుర్గ ఆలయాన్ని మరోసారి మూసివేశారు. మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అధికారులు ఆలయాన్ని మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడంతో భారీ వరద వచ్చింది.వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉ ఒడటంతో అమ్మవారి దర్శనాలను నిలిపివేశారు. దీంతో రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతున్నాయి. భారీ వర్షాల కారణంగా ఈ నెలలో ఏడు పాయల ఆలయాన్ని మూసివేయడం ఇది మూడోసారి. ఈ నెల ప్రారంభంలో మెదక్ జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురిశాయి. దీంతో సింగూరు ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ప్రాజెక్టు గేట్లను ఎత్తేయడంతో ఆలయం నీటమునిగింది. ఎనిమిది రోజుల పాటు ఆలయాన్ని అధికారులు మూసివేసిన సంగతి తెలిసిందే.

## పద్మశ్రీ మొగిలయ్యకు ఇంటి స్థల పత్రాల పంపిణీ



**హైదరాబాద్, శాసనసభ ప్రతినిధి :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రముఖ కిన్నెర వాయిద్య కారుడు పద్మశ్రీ దర్శనం మొగిలయ్యకు ఇంటి స్థలం ధ్రువపత్రాలను అందజేశారు. ప్రభుత్వం హాయత్ నగర్ లో 600 చ. గజాల స్థలాన్ని కేటాయించగా, అందుకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ తో కలిసి సీఎం అందించారు. స్థలం పత్రాలను అందించినందుకు ఈ సందర్భంగా కిన్నెర మొగిలయ్య కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూములు....

## తుర్కయంజాల్‌లో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం

- సర్వే నెంబర్ 52లో సర్కార్ భూమిని బై నెంబర్లు వేసి ప్రభుత్వ భూమి విక్రయం.
- చోద్యం చూస్తున్న అధికారులు






**తుర్కయంజాల్, శాసనసభ ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలంలో తుర్కయంజాల్ లోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతున్నా అధికారులు స్పందించడం లేదు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు సర్కార్ ఎన్ని చర్యలు తీసుకున్నా అక్రమార్కులు మాత్రం తమకు పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళితే తుర్కయంజాల్‌లోని ప్రభుత్వ సర్వే నెంబర్ 52లో మొత్తం 58 ఎకరాల పైచిలుకు భూమి ఉండేది.ఇందులో కొంత స్వాతంత్ర్య సమరయోధులకు కేటాయించారు. కొంత స్థలాన్ని మున్సిపాలిటీకి కేటాయించారు. ఇంకా 50ఎకరాలకు పైగా భూమి ప్రభుత్వ ఆధీనంలో ఉండాల్సి ఉంది. ఈ భూమికి సర్వేనెంబర్ 52కు బై నెంబర్లు వేసి విక్రయించినట్లు తెలుస్తోంది. కాగా, ఆ భూమి విలువ ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో సుమారు రూ. 5కోట్ల వరకు ఉంటుందని అంచనా కాగా సుమారు 30ఎకరాలకు పైగా భూమి ఇంకా ఖాళీగా ఉంది.దీనిపై కొందరు కబ్జాదారుల కన్ను పడింది. ఇదే అదునుగా ఆ భూమిని చదును చేయిస్తున్నారు. పైగా భూమిలో వెంచర్‌ను ఏర్పాటు చేసేలా సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సర్కారు భూములు అన్యాక్రాంతం కాకుండా కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. లేదంటే ప్రభుత్వ భూములు కనుమరుగవుతాయని, ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని సారించి ప్రభుత్వ భూములను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# అలుకా జైహింద్ రెడ్డి కళాశాలలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం

**- పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ఉపాధ్యాయులు**





**చింతపల్లి, సెప్టెంబర్ 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండల కేంద్రంలోని డాక్టర్ అలుకా జైహింద్ రెడ్డి జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం' (ఎన్ఎస్ఎస్) దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం చైర్మన్ ప్రిన్సిపాల్ ధన్ రాజు హాజరై మాట్లాడుతూ విద్యార్థుల ప్రప్రథమ కర్తవ్యం విద్యాభ్యాసం. కానీ భావి భారతాన్ని నిర్ణయించవలసినది యువకులేనని, సంఘసేవ వారికీ సామాజిక బాధ్యత అని, విద్యాభ్యాసానికి ఆటంకాలు లేకుండా సంఘసేవ చేయాలని అన్నారు. ఎన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ వాసురాం మాట్లాడుతూ విద్యను ఆర్జించే వయసులోనే యువతీ యువకులలో సేవాభావం, దేశభక్తి అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ధన్ రాజు తో పాటు కిరణ్ కుమార్, రామస్వామి, వాసురాం, లింగస్వామి, ప్రభాకర్, అంజయ్య, లావణ్య, కాంతయ్య, సురేష్, అండాలు, అనంతలక్ష్మి, ఆఫీస్ సిబ్బంది, అవుట్ సోర్సింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమృతమ్మ మరణం తీరని లోటు

## – ఆదిబట్ల మున్సిపల్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి





**ఆదిభట్ల, సెప్టెంబర్ 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి** ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగరకలాన్ కౌన్సిలర్ నీళ్ల హరిదాస్ గౌడ్ మాతృమూర్తి నీళ్ల అమృతమ్మ సోమవారం సాయంత్రం మరణించిన విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మంగళవారం కొంగర కలాన్ గ్రామానికి విచ్చేసి అమృతమ్మ పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళులర్పించి, అమృతమ్మ మరణం కుటుంబానికి తీరని లోటని కుటుంబ సభ్యులను ఓదార్చి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం పాడే మోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిభట్ల మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులు పల్లె గోపాల్ గౌడ్, నాయకులు కమలాకర్ రెడ్డి, ధనరాజ్, ప్రదీప్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బంధుమిత్రులు, కొంగరకలాన్ గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ : ప్రిన్సిపాల్ శ్వేత

**దేవరకొండ సెప్టెంబర్ 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల నందు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థునులకు స్పాట్ అడ్మిషన్స్ కొరకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్వేత తెలిపారు, ఈ నేల 25 నుండి 27 వరకు స్పాట్ అడ్మిషన్స్ కొరకు హాజరయ్యే విద్యార్థినులు తమ ఒరిజినల్ సర్టిపికెట్స్, బోనోఫైడ్, 10 ఫొటోలు,ఆధార్ కార్డు, రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరుకావలన్నారు.



# సుపరిపాలన అందించడంలో భారతీయ జనతా పార్టీ నెంబర్ వన్



**చింతపల్లి, సెప్టెంబర్ 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** విశేష్ సంపర్క్ అభియాన్ లో భాగంగా చేపట్టిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చెనముని రాములు సభ్యత్వ నమోదు కార్యక్రమంల్ మండల కోఆర్డినేటర్ గోపిడి అనిల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోది సంకల్పించిన వికసిత్ భారత్ కళా సహకారం కావాలంటే బిజెపిని మరింత బలోపేతం ఈ దేశంలో చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అన్నారు, భారతీయ జనతా పార్టీలో చేరడం అంటే దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం లాంటిదన్నారు. దేశంలో సుపరిపాలన అందిస్తున్న భారతీయ జనతా పార్టీలో చేరడం కోసం బిజెపి సభ్యత్వం తీసుకోవాలని కోరారు. బిజెపి సభ్యత్వం కోసం అనూహ్య స్పందన వస్తుందని, చింతపల్లి మండలంలోని బిజెపి కార్యకర్తలు, నాయకులు ప్రతి బూతులో గడప గడపకు బిజెపిని తీసుకెళ్లి రాబోవు స్థానిక ఎన్నికల్లో చింతపల్లి మండలంలో అత్యధిక సర్పంచులు, వార్డు సభ్యులు ఎంపీటీసీ జెడ్పిటిసిలను గెలిపించుకోవడం కోసం ఇప్పటినుండే గ్రామాలలో అత్యధికంగా సభ్యత్వాలు చేసి గెలేపే లక్ష్యంగా ప్రాణాలిక చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి వేన్నం శేఖర్,మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జహాంగీర్, మండల ఉపాధ్యక్షులు కుందేళ్ల చెన్నయ్య, యువమోర్చా మండల అధ్యక్షులు కుందేళ్ళ శ్రీశైలం, గజ్జ అభినవ్ , బూతు అధ్యక్షులు జక్కుల రమేష్,నేతాళ్ళ ఆంజనేయులు, మొగిలమోని రవి, పాలకూర్ల రాజు, విక్రమ్ సింగ్, గడ్డి మహేందర్,బొల్లం చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాపురం గ్రామ వనమహోత్సవంలో మొక్కల పై ఆడిట్

## - కాలుష్య నివారణనే ప్రభుత్వ లక్ష్యం



**చింతపల్లి, సెప్టెంబర్ 24 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** రాష్ట్రవ్యాప్తంగా మొక్కలు నాటి పచ్చటి వనంగా మార్చేందుకు ప్రభుత్వం వనమోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జిల్లాలోని విస్తారంగా ముసురుతో కూడిన వర్షాలు కురుస్తుండడంతో మొక్కలను విరివిరిగా నాటాలని కోరుతున్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటిని పరిరక్షించేందుకు ప్రాణాళికతో ముందుకు పోతున్నారు. చింతపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో రోడ్లకు ఇరువైపులా ప్రభుత్వ కార్యాలయల ఆవరణంలో,ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటుతున్నారు. ఈ ఏడాది కూడా గ్రామపంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీల మొక్కలను ప్రతి కుటుంబానికి ఆరు మొక్కల లెక్కన పంపిణీ చేశారు. దీంతో పాటు వివిధ రకాల పూల మొక్కలను కూడా పంపిణీ చేశారు. తిరుమలాపురం గ్రామంలో నాటిన మొక్కలను పరిరక్షించే విధంగా అన్ని చర్యలు చేపట్టినట్టు తెలిపారు. గ్రామంలో వీధుల వెంట ఇండ్లవద్ద ఖాళీ స్థలాల్లో నాటిన మొక్కలు ఎలాంటి స్థితిలో ఉన్నాయో గ్రామస్థులని అడిగి తెలుసుకున్నారు. మొక్కలను పరిరక్షించేందుకు ప్రభుత్వం నుండి అన్ని సహాయ సహకారాలు అందిస్తామని టెక్నికల్ అసిస్టెంట్ ఫకీరా తెలిపారు. నాటిన ప్రతి మొక్క బతికే విధంగా చూడాలని పంచాయతీ కార్యదర్శి నాగేంద్రకు తెలిపారు. వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్క బ్రతికే విదంగా చూడాలని విచారణ అధికారి ఇద్రిష్ బాబా మండల అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ ఫకీరా, ఆడిట్ అధికారి ఇద్రిష్ బాబా, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ అబ్బమ్మ, సీనియర్ మేటి జ్యోతి పాల్గొన్నారు.

# ఎంపీ పదవికి ఆర్ కృష్ణయ్య రాజీనామా..



హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : రాజ్యసభ సభ్యుడు, బీసీ సంఘాల నేత ఆర్.కృష్ణయ్య వైసీపీకి బిగ్ షాక్ ఇచ్చారు. రాజ్యసభ సభ్యత్వానికి ఆర్.కృష్ణయ్య రాజీనామా చేశారు. ఆర్.కృష్ణయ్య రాజీనామాని ఆమోదించిన రాజ్యసభ ఛైర్మన్.. ఆ స్థానం ఖాళీ అయినట్లు మంగళవారం ప్రకటించారు. ఏపీ నుంచి ఒక సీటు ఖాళీ అయినట్టు బులెటిన్ విడుదల చేశారు. దశాబ్దాలుగా బీసీలకు పెద్దదిక్కుగా, తెలుగు రాష్ట్రాల్లో ఆ సామాజికవర్గానికి నాయకత్వం వహిస్తున్నారు కృష్ణయ్య. గతంలో ఎల్బీనగర్ నుంచి టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన ఆర్.కృష్ణయ్య తర్వాత బీఆర్ఎస్‌కి మద్దతిచ్చారు. 2022లో వైసీపీ కృష్ణయ్యను అనూహ్యంగా రాజ్యసభకు పంపింది. ఆర్.కృష్ణయ్య కొత్త పార్టీ పెట్టే ప్రయత్నాల్లో ఉన్నారని కొన్నాళ్లుగా ప్రచారం జరుగుతోంది. ఇదే సమయంలో ఆయన బీజేపీ వైపు చూస్తున్నారన్న చర్చ కూడా నడుస్తోంది. ప్రచారాలకు బలం చేకూర్చేలా నాలుగేళ్ల పదవీకాలం మిగిలి ఉండగానే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు ఆర్. కృష్ణయ్య.. అంతేకాకుండా వైఎస్ఆర్సీపీ పార్టీ సభ్యత్వానికి కూడా రాజీనామా చేసినట్లు ప్రకటించారు. బీసీ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసేందుకే రాజీనామా చేసినట్లు టీవీ9కి చెప్పారు బీసీ నేత ఆర్.కృష్ణయ్య.. తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు పెంచుతామన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 9 నెలలు అవుతుందని పేర్కొన్నారు. ఇప్పుడు ఉద్యమం పతాకస్థాయికి చేరింది..బీసీ రిజర్వేషన్లకు మద్దతిచ్చే పార్టీతో కలుస్తామంటూ ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. 100 బీసీ కుల సంఘాలతో చర్చించి నిర్ణయం తీసుకున్నానని.. బీసీ ఉద్యమాన్ని బలోపేతంచేసేందుకే రాజీనామా చేసినట్లు కృష్ణయ్య తెలిపారు.






# మహిళా జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక కృషి చేస్తా

## - మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి









హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : రాష్ట్రంలో మహిళా జర్నలిస్టుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. మంగళవారం నాడు బషీర్ బాగ్ లోని దేశోద్ధారక భవన్లో జరిగిన మహిళా జర్నలిస్టుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మీడియా రంగంలో పనిచేస్తున్న మహిళా జర్నలిస్టుల కోసం, వర్కింగ్ జర్నలిస్ట్స్ చట్టంలో ప్రత్యేక సౌకర్యాలు, రక్షణ కల్పించాలనే అమెండ్మెంట్స్ ఉన్నాయని, వాటిని యాజమాన్యాలు ఎంతవరకు అమలు పర్చుతున్నారనే విషయంలో ఆరాతీస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల కోసం అమలు చేసే సంక్షేమ పథకాల్లో, మహిళా జర్నలిస్టులకు ప్రత్యేక కోటా కోసం కృషి చేస్తానని శ్రీనివాస్ రెడ్డి భరోసా ఇచ్చారు. అక్రెడిటేషన్ కార్డులతో సంబంధం లేకుండా, వృత్తిలో సీనియారిటీ ప్రాతిపదికన సంక్షేమ ఫలాలు అందించేలా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మీడియా సంస్థల్లో ఆయా విభాగాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు ఐక్యమై, వారి హక్కుల సాధన కోసం కృషి చేస్తున్నట్లుగా, మహిళా జర్నలిస్టులు కూడా సంఘటితంగా ముందుకురావాలని ఆయన సూచించారు. త్వరలో హైదరాబాద్ వేదికగా, జాతీయ స్థాయి మహిళా జర్నలిస్టుల వర్క్ షాప్ నిర్వహించేందుకు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) యోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ మాట్లాడుతూ మహిళా జర్నలిస్టుల భద్రతా, సంక్షేమం కోసం తమ సంఘం ఎంతో కృషి చేస్తుందని, ఇందులో భాగంగానే వారిని ఏకం చేసి, హక్కుల సాధన కోసం పోరాటాల్ని మరింత ఉధృతం చేసేందుకు గాను తమ సంఘంలో మహిళా విభాగాన్ని పటిష్టం చేస్తున్నట్లు స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కళ్యాణం రాజేశ్వరీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, మహిళా విభాగం కన్వీనర్ పొట్లపల్లి స్వరూప, సభ్యులు యశోదా, సాజీదా బేగం, తరుణి, ప్రతిభలతో పాటు పలువురు మహిళా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై

# బీఆర్ఎస్ సంచలన నిర్ణయం.



హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీలో చేరిన 10 మంది ఎమ్మెల్యేలపై బీఆర్ఎస్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్యేలు పార్టీ వీడిన నియోజకవర్గాలపై బీఆర్ఎస్ ఫోకస్ చేసింది.కారు గుర్తుపై గెలిచి కాంగ్రెస్ లో చేరిన పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గట్టి షాక్ తగలనుంది. శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ కీలక పిలుపునిచ్చారు.తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. అరికెపూడి గాంధీ,టి.ప్రకాష్ గౌడ్ పార్టీ మారిన నేపథ్యంలో శేరిలింగంపల్లి,రాజేంద్రనగర్ నియోజకవర్గాలపై బీఆర్ఎస్ ఫోకస్ చేసింది.ఇందులో భాగంగానే..తెలంగాణ భవన్ లో శేరిలింగంపల్లి నేతలతో కేటీఆర్ సమావేశం అయ్యారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ బలోపేతంపై దిశానిర్దేశం కేటీఆర్ చేశారు.కేటీఆర్. ఎమ్మెల్యేలు పార్టీ వీడిన నియోజకవర్గాల్లో క్యాడర్ ను కాపాడుకునే పనిలో బీఆర్ఎస్ పడింది.కొత్త నాయకత్వాన్ని తయారుచేయటంపై బీఆర్ఎస్ ఫోకస్ చేసింది.ఈ నేపథ్యంలో వరుస సమావేశాలు నిర్వహిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.త్వరలోనే రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి పార్టీ బలోపేతం చేయడానికి పలు నిర్ణయాలు తీసుకున్న తీసుకోనినట్లు కేటీఆర్ వెల్లడించారు. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన పదిమంది ఎమ్మెల్యేలకు భయంచుట్టుకుంది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారు..

# టార్గెట్ కేటీఆర్, హరీష్ రావు



హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి : బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మాతో టచ్ లో ఉన్నారని నర్సాపూర్ లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మాకు రెండు మంత్రి పదవులు ఇవ్వండి అందరం వచేస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అంటున్నారని తెలిపారు.అనవసరంగా మమ్మల్ని గెలికి మిమ్మల్ని మీరే బొంద పెట్టుకోకండని కీలక వ్యాఖ్యలు చేశారు. మేము ఒక్కసారి గేట్లు తెరిస్తేనే మీరు తట్టుకోలేదు.ఇక తెరిస్తే మీ పని ఖతం అని తెలిపారు. రేపటి నుంచి మా టార్గెట్ బావబామ్మర్దులు కేటీఆర్, హరీష్ రావు అని సంచలన వ్యాఖ్యలు చేశారు. గోమారంలో జరిగిన చిన్న విషయాన్ని కావాలని రాజకీయం చేశారని మండిపడ్డారు.భగవంతుడి దగ్గర కూడా అవినీతికి పాల్పడటం దౌర్భాగ్యమని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వి.హనుమంతరావు అన్నారు.సీబీఐ విచారణ చేస్తే వాస్తవాలు బయటకు వస్తాయననారు. నేను చేస్తున్న దీక్షతో అయిన కేంద్ర ప్రభుత్వంలో చలనం రావాలన్నారు. ఈ సమస్య తొందరగా పరిష్కరించాలి. లేకపోతే ప్రజల్లో గందరగోళం పరిస్థితి ఏర్పడుతుందన్నారు. భగవంతుడి దగ్గర కూడా అవినీతికు పాల్పడటం దౌర్భాగ్యమన్నారు. సీబీఐ విచారణ త్వరగా చేసి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.